బీఆర్ఎస్‌లోకి చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

బండ్లగూడ: ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు గోకరి నర్సింహ్మా, 10వ డివిజన్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, యూత్ ప్రెసిడెంట్ మల్లేష్‌యాదవ్, ఎస్సీసెల్ జనరల్ సెక్రటరీ జయరాజ్, దర్గాఖలీజ్‌ఖాన్ కార్పొరేటర్ అస్లాంబిన్ అబ్దుల్లా, కో– ఆప్షన్ సభ్యులు మలాకీ రత్నం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దర్గాఖలీజ్‌ఖాన్ గ్రామ అధ్యక్షులు దిన్ను, సునీల్‌లు 200 మంది కాంగ్రెస్ యువ నాయకులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌తో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కడువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని, పేదల సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ సుష్మమహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు గోపాల్‌ముదిరాజ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, సంగారెడ్డి, బషీర్‌బాయ్, డాక్టర్ నవాజ్‌ముంతాజ్, జగదీష్, విష్ణువర్ధన్‌రెడ్డి, కో– ఆప్షన్ సభ్యులు జగదీష్, మహ్మద్‌భాయ్, జగదీష్, సహదేవ్ తదితరులున్నారు.

వేర్వేరు ఘటనల్లో అగ్ని ప్రమాదం

ఖానాపూర్‌లో కాలిపోయిన టెంట్‌హౌస్

- రూ.50 లక్షల మేర నష్టం
- మెకానిక్ షెడ్‌లో దగ్ధమైన 4 వాహనాలు



మణికొండ: నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ టెంట్‌హౌస్ అగ్నికి ఆహుతైంది. ఆదివారం రాత్రి 10గంటల సమయంలో గ్రామంలో ఉన్న బాలాజీ టెంట్ హౌస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.

అప్పటికే మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడం, టెంట్‌హౌస్‌లో ఉన్న గ్యాస్ సిలిండర్ సైతం పేలడంతో భారీ శబ్దం వచ్చింది. దట్టమైన పొగలతో మంటలు పక్కనున్న భవనాలకు వ్యాపించడంతో స్థానికులు బయటకు పరుగులు తీశారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజిన్ మంటలను ఆర్పివేసింది. అప్పటికే టెంట్‌హౌస్‌లో రూ.50 లక్షల విలువ చేసే సామగ్రీ కాలి బూడిదైంది. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవటంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇదే వ్యాపారంపై ఆధార పడి జీవిస్తున్న తమకు తీరని నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని టెంట్‌హౌస్ నిర్వాహకుడు చంద్రశేఖర్ కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెకానిక్ షెడ్‌లో..

రాజేంద్రనగర్: హైదర్‌గూడ న్యూ ఫ్రెండ్స్ కాలనీలోని వేంకటేశ్వర మెకానిక్‌షెడ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుని రెండు కార్లు, రెండు ట్రాలీలు అగ్నికి ఆహుతయ్యాయి. వివరాల ప్రకారం... శేఖర్ న్యూ ఫ్రెండ్స్ కాలనీలోని ప్రధాన రహదారిపై ఉన్న షాపులో వేంకటేశ్వర మెకానిక్ షెడ్ పేరుపై వాహనాల రిపేరింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి పూజలు నిర్వహించిన అనంతరం తాళం వేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారు జామున మంటలు రావడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను గంట పాటు శ్రమించి అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో రెండు ఆటో ట్రాలీలతో పాటు రెండు కార్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. షెడ్డు ముందు భాగంలో ఏర్పాటు షెడ్‌పై నిప్పురవ్వలు పడడంతో మంటలు వ్యాపించాయని స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న ప్రచారాలు



మణికొండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు

మణికొండ: ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఆయా పార్టీల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి ప్రచారం నిర్వహిస్తున్నారు. మేనిఫెస్టోలను ఓటర్లకు వివరించి తమ పార్టీకే ఓటు వేయాలని కోరుతున్నారు. నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.నర్సింహ, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పార్టీ సమన్వయకర్త తలారి మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బీరప్ప, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.అశోక్‌యాదవ్, జితేందర్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ 2023

15 నుంచి ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా స్వర్ణోత్సవాలు

ఏజీవర్సిటీ : ఈ నెల 15 నుంచి 18 వరకు ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా స్వర్ణోత్సవాలు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరగనున్నాయిని, ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్ ప్రకటించారు. అసోసియేషన్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సొసైటీ నిర్వహిస్తుందన్నారు. మొక్కల ఆరోగ్య నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారుగా 500 మంది జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, భారత వ్యవసాయ పరిశోధన మండలి, మొక్కల సంరక్షణ సేవల డైరెక్టర్లు, వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఉద్యాన విశ్వవిద్యాలయాల అధికారులు పాల్గొంటారన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన శాస్త్రవేత్తలకు అవార్డుల అందిస్తామన్నారు.

15న కౌన్సిలింగ్..

ఏజీవర్సిటీ : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని నిజామాబాద్ జిల్లా రుద్రూరులో బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) నాలుగేళ్ల కోర్సులో మిగిలిన సీట్ల భర్తీకై వాక్ ఇన్ కౌన్సిలింగ్ ఈ నెల 15 న నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటరమణ తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ లేదా బైపీసీ ఉతీర్ణులైన విద్యార్థులు కౌన్సిలింగ్‌కు హాజరుకావచ్చని మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

7 మంది నామినేషన్ల తిరస్కరణ



రిటర్నింగ్ అధికారి మల్లయ్య

అత్తాపూర్: నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే వివిధ పార్టీ అభ్యర్థుల నామినేషన్లను సోమవారం పరిశీలించామని రాజేంద్రనగర్ ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు. 26 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లను అంగీకరించడం జరిగిందని, 7 మంది నామినేషన్లను తిరస్కరించామని వివరించారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు



నార్సింగిలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



నార్సింగి సదర్ ఉత్సవాల్లో వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్

మణికొండ: దీపావళి పండగ సందర్భంగా యాదవ సోదరులు నిర్వహించే సదర్ ఉత్సవాలు నార్సింగి, కోకాపేట గ్రామాలలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. దున్నపోతులను అందంగా అలంకరించి వాటిని ఊరేగించి తీన్‌మార్ స్టెప్పులతో వాటిని ఆడించారు. అనంతరం వాటిని తీసుకుని వచ్చిన యాదవులను సన్మానించారు. నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం చౌరస్తాలో ఉత్సవాలను నిర్వహించారు. కోకాపేటలో కౌన్సిలర్ దుర్గేష్‌యాదవ్, యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సదర్ సంబరాలను ఘనంగా జరిపారు. ఆయా ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, నాయకులు, పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలక అధికారిణి శిల్పా గుప్తా

అత్తాపూర్: రాజేంద్రనగర్ ఎన్నికల పరిశీలక అధికారిణిగా శిల్పా గుప్తాను ఎన్నికల కమిషన్ నియమించింది. ఈ మేరకు ఆమె సోమవారం రాజేంద్రనగర్, బుద్వేల్‌లోని బూత్‌లను పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు పార్టీల ప్రజాప్రతినిధులు రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో మంగళ, గురు, శనివారాల్లో కలిసి తమ సమస్యలను వివరించాలన్నారు. ఆయా వారాల్లో జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

బీజేపీ జెండా ఎగురవేయాలి

అత్తాపూర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించి, నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆధ్వర్యంలో కేశవ్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి హాజరై ఇంటింటి ప్రచారం చేశారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించి బీజేపీకి ఓటువేయాలని అభ్యర్థించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రెండుసార్లు కార్పొరేటర్‌గా గెలిచి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న తోకలను గెలిపిస్తే అవినీతిని అంతం చేస్తారన్నారు. రాచూరి రాజశేఖర్, సిద్దేశ్వర, కుక్కునూరు కిరణ్‌చారి, సాయికుమార్, సుల్గె మణికంత, మ్యాడం రామునారెడ్డి, పవన్‌యాదవ్, సతీష్, విపిన్ చంద్ర, శివ, బాలకృష్ణ తదితరులున్నారు.

‘బీసీ డబ్ల్యూ’ నూతన కమిటీ



రాజేంద్రనగర్: శివరాంపల్లి ప్రాంతంలో బిల్డింగ్ రంగంలో పనిచేసే కార్మికులకు సోమవారం సీఐటీయూ (బీసీడబ్ల్యూ) రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు బచ్చలకూర స్వామి అధ్యక్షతన ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జె.రుద్రకుమార్ హాజరై మాట్లాడారు. నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కార్డుల ద్వారా వచ్చే బెనిఫిట్స్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన కమిటీ సభ్యులు వీరే..

శివరాంపల్లి బీసీడబ్ల్యూ అధ్యక్షుడిగా జి.యాదయ్య, కార్యదర్శిగా పిట్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా బుగ్గయ్య, కోశాధికారిగా శంకర్ సత్యం, సహాయ కార్యదర్శిగా రేఖ్య నాయక్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సీఐటీయూ కాటేదాన్ (బీసీడబ్ల్యూ) అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, శంకర్, కృష్ణ, కోటయ్య ఉన్నారు.

క్రైం కార్నర్..

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

మైలార్‌దేవ్‌పల్లి: గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డు సమీపంలో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆమె బిక్షాటన చేస్తూ జీవిస్తున్నదని, అనారోగ్య కారణంతో మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

- ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

శంషాబాద్: అర్ధరాత్రి ఓ లారీని ద్విచక్రవాహనం ఢీ కొట్టిన ఘటనలో ఒకరు దుర్మరణం చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆర్‌జీఐఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో గగన్‌పహాడ్ మెట్రో సమీపంలో ఉన్న మలుపు వద్ద ఇండికేటర్లు వేయకుండా.. ఆగి ఉన్న లారీ ద్విచక్రవాహనం ఢీ కొంది. దీంతో వాహనం నడిపిస్తున్న కోల్‌కత్తా వాసి సుబన్‌మన్ రాయి అక్కడిక్కకడే దుర్మరణం చెందడంతో పాటు లారీకి అతుక్కుపోయాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. లారీకి మృతదేహం వేలాడుతూ లారీ ముందుకెళ్లడంతో వెనుక నుంచి వచ్చిన వాహనదారులు లారీ డ్రైవర్‌కు చెప్పడంతో అతడు లారీని వదిలేసి పారిపోయాడు. సుబన్‌రాయ్ రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటూ.. స్థానికంగా ఓ జువెలరీకి సంబంధించిన సంస్థలో పనిచేస్తున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

రాజేంద్రనగర్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. హిమాయత్‌సాగర్ చెరువులో ఓ మృతదేహం తేలి ఉన్నట్లు స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్ మృతదేహన్ని బయటికి తీసి పంచనామా నిర్వహించి ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడు 40–45 ఏళ్ల ఉంటాడని, సంబంధీకులెవరైనా రాజేంద్రనగర్ పోలీసులు, ఉస్మానియా మార్చురీలో సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

ఐదు నామినేషన్లు తిరస్కరణ

బరిలో 36 మంది అభ్యర్థులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 41 మంది అభ్యర్థులు 66 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా ఐదుగురి నామినేషన్లను తిరస్కరించామని శేరిలింగంపల్లి రిటర్నింగ్ అధికారి బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ పత్రాలు లేకపోవడంతో ఐదుగురు అభ్యర్థుల ఆరుసెట్ల నామినేషన్లను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. వయస్సు తక్కువగా ఉండటంతో రాష్ట్రీయ జన మోర్చ అభ్యర్థి షేక్ సైఫ్, ప్రపోజర్ల సంతకాలు అందించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి పి.మాధవిలత, ప్రతిపాదికుల వివరాలు, సంతకాలు అందించకపోవడంతో అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి ఆకుల చంద్రశేఖర్ యాదవ్, రిజిస్టర్ చేయని పార్టీకి అవసరమైన ప్రతిపాదికులు, సంతకాలు అందికపోవడంతో బహుజన రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థి ఎం.సామ్యూల్, ఒక్క ప్రతిపాదికుని సంతకం తక్కువగా ఉండటంతో స్వతంత్ర అభ్యర్థి దొడ్డ విజయ్‌కుమార్‌ల నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్‌ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్‌లతో పాటు వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు 33 నామినేషన్లు రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందాయి.

ప్రకాష్‌గౌడ్‌కు మద్దతుగా ఆటోస్టాండ్ అసోసియేషన్



ఆరాంఘర్ ఆటోస్టాండ్ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

అత్తాపూర్: మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆరాంఘర్ ఆటోస్టాండ్ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మితే జీవితాలు ఆగమవుతాయని, ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారన్నారు. పేదల సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తామన్నారు. ఆరాంఘర్ ఆటోస్టాండ్ అసోసియేషన్ సభ్యులు, రహీం, యాసిన్, అబ్బు, అక్బర్ తదితరులున్నారు.

ఎన్నికల పరిశీలకుల నియామకం

గచ్చిబౌలి: ఎన్నికల సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముగ్గురు ఎన్నికల పరిశీలకులను నియమించింది. ఎన్నికల సాధారణ పరిశీలకులుగా ఐఏఎస్ అధికారిణి శిల్పా గుప్తా (ఫోన్.నెం.7842404999), ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి ఎస్.జనార్దన్ (9030162777), ఎన్నికల పోలీసు పరిశీలకులుగా ఐపీఎస్ అధికారి అజిత్‌సింగ్ యాదవ్ (7842173999)లను నియమించింది. ఎన్నికల సాధారణ పరిశీలకులు శిల్పాగుప్తా ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని శేరిలింగంపల్లి ఆర్‌ఓ బి.శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి సందేహాలు ఉన్నా అభ్యర్థులు సంబంధిత అధికారులతో నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.







ఐఏఎస్ అధికారిణి శిల్పా గుప్తా, ఐఆర్ఎస్ అధికారి జనార్దన్, ఐపీఎస్ అధికారి అజిత్‌సింగ్ యాదవ్

ప్రధానిని కలిసిన ఎస్సీ మోర్చా ప్రొటోకాల్ కన్వీనర్



శంషాబాద్: ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్రమోదీని బీజేపీ ప్రొటోకాల్ కన్వీనర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు కొప్పుల ప్రశాంత్ కలిశారు. ఎస్సీల అభ్యున్నతి బీజేపీ వెన్నంటి ఉంటుందని ఈ సందర్భంగా ప్రధాని తనతో చెప్పారన్నారు. ప్రధానిని కలవడం తన జీవితంలో ఓ గొప్పవిషయంగా భావిస్తున్నానని ప్రశాంత్ అన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బండ్లగూడ: నియోజకవర్గంలో ప్రజలు మరోసారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపును కాంక్షిస్తున్నారని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో సోమవారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు అస్లాంబిన్ అబ్దుల్లా, పీఏసీఎస్ చైర్మన్ బొర్ర రాందాసు, కో– ఆప్షన్ సభ్యులు జగదీష్, సీనియర్ నాయకులు పాపయ్యాయాదవ్, అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్లు సాయిబాబా, రాజు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అంతారం నరేష్, యూత్ ప్రెసిడెంట్ మల్లేష్‌యాదవ్, గ్రామ అధ్యక్షులు సుందర్‌గౌడ్, చేగూరి రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్‌గౌడ్ ఉన్నారు.

ఎలక్ట్రోడ్ పదార్థాల అభివృద్ధిపై హెచ్‌సీయూ, టీఐఎఫ్‌ఆర్ పరిశోధన

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ హైదరాబాద్ (టీఐఎఫ్ఆర్)లు మరింత సహకారంతో పనిచేయాలని నిర్ణయించాయి. అందులో భాగంగా సోడియం–అయాన్ బ్యాటరీల కోసం ఫాస్ట్‌చార్జ్–డిశ్చార్జ్ ఎనర్జీ స్టోరేజ్ అప్లికేషన్లు ఉన్న ఎలక్ట్రోడ్ పదార్థాలను అభివృద్ధి చేసేందుకు పరిశోధనలు చేశాయి. ఈ రెండు సంస్థల ప్రతినిధులు కలిసి చేసిన పరిశోధనను జర్నల్ ఆఫ్ ఎనర్జీ స్టోరేజ్‌లో ప్రచురించడం విశేషం. ఈ పరిశోధన హెచ్‌సీయూ పరిశోధక విద్యార్థి ఆర్యసోహన్, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ ఫిజిక్స్‌లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎలక్ట్రానిక్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ (సీఏఎస్ఈఎస్‌టీ) ఫ్యాకల్టీ డాక్టర్ ఇంగ్ ప్రతాప్ కొల్లు కలిసి ఈ పరిశోధన పూర్తి చేశారు.

‘బీజేపీకే ఆదరణ’

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మసీద్‌బండ కార్యాలయంలో బీజేపీలో చేరిన పలువురికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటేనని ప్రజలకు అర్థమయ్యిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని ఆయన పేర్కొన్నారు.

- శ్రీరామ్‌నగర్ కాలనీలో బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఎం భిక్షపతియాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు యువత బీజేపీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. పాత, కొత్త కలయికతో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

శంషాబాద్ రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కె.నరేందర్ ప్రచారం ప్రారంభించారు. సోమవారం పెద్దతూప్రతండా, ముచ్చింతల్, పెద్దతూప్ర, గచ్చుబాయి తండా, పాతతండా, ఇనాంషేరి, మేకలబండతండా, మదన్‌పల్లి, పాల్మాకుల, పిల్లోనిగూడ, అలీకోల్‌తండా, ఎర్రకుంటతండా, జూకల్, పెద్దషాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరిగిందని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని నరేందర్ కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సేవాలాల్ మహారాజ్ ఆలయాలు నిర్మించుకుని ప్రతి ఏటా వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామన్నారు. మదన్‌పల్లిలో బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, సర్పంచులు హన్లీ, చంద్రశేఖర్, నాయకులు మహేందర్, రాములునాయక్, అశోక్ తదితరులున్నారు.

మజ్లిస్ ప్రచారం

రాజేంద్రనగర్: నియోజకవర్గం అభివృద్ధి కోసం మజ్లిస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పార్టీ ఎమ్మెల్సీ రహమత్‌బేగ్ కోరారు. రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ నిర్వహించిన పార్టీ ప్రచారానికి ఆయన అభ్యర్థి స్వామియాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. మాణిక్యం కాలనీ, హనుమాన్‌నగర్, ఏవీఎస్‌రెడ్డి నగర్ కాలనీ, గాంధీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీరు, రోడ్లు, ఇంటి పట్టాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రహమత్ బేగ్ మాట్లాడుతూ.. హనుమాన్‌నగర్ బస్తీ సమస్యలను ఇప్పటికే శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధి కోసం మజ్లిస్ అభ్యర్థి స్వామియాదవ్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు నవాజ్ ముంతాజ్, మహ్మద్ జహంగీర్, మిస్బావుద్దీన్ తదితరులున్నారు.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం

అత్తాపూర్: నియోజకవర్గంలో విజయం సాధించాలనే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత్ వర్రీ, అసెంబ్లీ అధ్యక్షుడు కొండక్ల నాగేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం బూత్‌స్థాయిలో పనిచేస్తున్న యువజన కేడర్ యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్, కొండక్ల నాగేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. తమకు నియోజకవర్గంలో మంచి పునాది ఉందని, దానిని ఓటు రూపంలోకి మార్చుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిపారు. తమ పార్టీ పునాది బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత తమను ఈసారి తప్పకుండా గెలిపిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమను సులభంగా విజయం దిశగా నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు.

బుద్వేల్‌లో బీజేపీ ప్రచారం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్‌లో బీజేపీ పార్టీ రాష్ట్ర ఎస్సీమోర్చా కార్యవర్గ సభ్యులు కోరని సదానందం ఆధ్వర్యంలో బుద్వేల్ హరిజన బస్తీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ, అర్బన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, అర్బన్ ఓబీసీ కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర చారి, బీజేపీ యువ మోర్చా రాజేంద్రనగర్ అధ్యక్షుడు రాకేష్‌గౌడ్, సురేందర్, శత్రజ్ఞ, యాదయ్య, శివకుమార్, మహేష్, శివ, సాయియాదవ్, భవాని, రాకేష్, శేఖర్ తదితరులున్నారు.